01ATP01F_01ATP01F.qxd 01-11-2023 PM 10:53 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 02 నవంబర్ 2023 పేజీలు : 04

వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న వైవి.మల్లారెడ్డి

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

వైఎస్ఆర్ జీవిత సాఫ్యల పురస్కారం అందుకుంటున్న వైవి.మల్లారెడ్డి

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

నిత్య దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమలో మెట్ట వ్యవసాయంలో రైతులకు మేలు చేయడం కోసం నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్న డాక్టర్ వైవి.మల్లారెడ్డికి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారాన్ని విజయవాడలో బుధవారం అందజేశారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న వారికి ప్రభుత్వ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో భాగంగా 2023వ సంవత్సరంలో మెట్ట వ్యవసాయ రంగంలో విశేషంగా కృషి చేస్తున ందుకు మల్లారెడ్డి పురస్కారంతో సత్కరించింది, విజయవాడలో ఎ కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం నీరుకుంట్లపల్లి గ్రామంలో వెంకటరమ్మ, యర్రగండ హరినారాయణరెడ్డి దంపతులకు 1954లో జన్మించిన మల్లారెడ్డి 1974లో ఆర్టిటి సంస్థలో చేరి విన్సెంట్ ఫెర్రర్ ద్వారా ప్రేరక్షణ పొంది మెట్ట రైతుల పురోభివృద్ధికి పాటుపడేందుకు సిద్ధమయ్యారు. అతి తక్కువ వయస్సులోనే ఆ సంస్థలో డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఒకవైపు సంస్థ ద్వారా పేద ప్రజలకు మెరుగైన సేవలను అందించే కార్యక్రమాల్లో పాల్గొంటూనే శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్‌లో పిహెచ్‌డి, ఇంగ్లాండ్‌లో ఎంబిఏ పూర్తి చేశారు. ఫుల్బ్రైట్‌స్కాలర్‌గా అమెరికాలో వర్షాభావ వ్యవసాయంపై ఆరు నెలలపాటు పరిశోధనలు చేశారు. 1998లో యాక్షన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్ సంస్థకి డైరెక్టర్‌గా నియమితులు అయ్యిదాని ద్వారా వర్షాభావ ప్రాంతాల్లో మెట్ట వ్యవసాయం, ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పనపై కృషి చేస్తున్నారు. వారు లోతైన అవగాహనతో, సామాజిక స్పృహతో, తన అనుభవాన్ని రంగరించి సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనంత ప్రస్థానం అనే పుస్తకము రాసినారు. దానిలో ఉమ్మడి అనంతపురం జిల్లా సామాజిక, ఆర్థిక, భౌగోళిక, రాజకీయ అంశములను నిశితంగా స్పష్టంగా వివరిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి ఆచరనాత్మకమైన సూచనలు చేశారు. అలాగే ఇతర పరిశోధకులతో కలిసి క్లైం డ్రాట్ రెసిలియన్స్ ఇన్ ఎంట్రీ ఎన్విరాన్‌మెంట్స్ అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని కూడా వ్రాసారు. డా.మల్లారెడ్డి నాయకత్వంలో ఎకాలజీ సెంటరు అమలు పరచిన గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సృజనాత్మకంగా పేద రైతులు, రైతు కూలీల ఆధాయ భద్రత కొత్త ఒరవడి కలిగియుండి, చాలా ప్రభుత్వ విధానాలను గ్రామీణ పేదలకు, నిత్యం కరువులకు గురయ్యే వర్షధార వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి దోహదం చేశాయి. అనంతపురం జిల్లాలో అనంత జలమయం ఏర్పాటు చేయాలని గత 30 సంవత్సరాలుగా డా.మల్లారెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి చెరువును అనుసంధానం చేసి, నదీ జలాలతో నింపితే ఆ చెరువులు ఆయా గ్రామాలకు బహుళార్థక ప్రాజెక్టులుగా ఉపయోగపడి వ్యవసాయాన్ని, పర్యావరాన్ని, గ్రామీణ జీవనోపాధలని సుస్థిరం చేస్తాయి. హంద్రనీవా, తుంగభద్ర ప్రాజెక్టు జలాలతో చెరువులను నింపడం మొదలు కావడంతో తన కల కొంత వరకు సాకారం అయిందని మల్లారెడ్డి భావిస్తున్నారు.

అనేక అవార్డులు పురస్కారాలు :

నాలుగు దశాబ్దాలుగా మల్లారెడ్డి చేస్తున్న సేవలకు అనేక అంతర్జాతీయ అవార్డులు, కేంద్ర, రాష్ట్ర ప్రజల ద్వారా పురస్కారాలను అందుకున్నారు. ప్రస్తుతం మల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ మిషన్ సభ్యులుగా ఉన్నారు. అంతక మును 2004లో రైతు ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జయతీ ఘోష్ క మిటీలో సభ్యులుగా ఉన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు

- ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

జెండావందనం చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 1 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం అనంతపురం ఏఆర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె.హరికృష్ణ ఆధ్వర్యంలో సాయుధదళం నుండి జిల్లా కలెక్టర్ గౌరవవందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా జెడ్‌పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్‌పి అన్బురాజన్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, దేవాదాయశాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

ఇందులో భాగంగా పొట్టి శ్రీరాములు, తెలుగుతల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకరావడానికి, ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు ఆయన పేరు మార్చి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా ఏర్పాటు చేయడం ఆయనకు ఇచ్చిన గౌరవమన్నారు. ఆయన్ను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టినా మన భాషను, సంస్కృతిని కాపాడుకుంటూ ప్రత్యేకతను చాటి చెప్పుకుంటూ స్వతం త్ర రాష్ట్రంగా మనమందరం జీవిస్తున్నామని ఇది తెలుగు సంస్కృతి గొప్పదన్నారు. సమాజంలో సమానత్వం తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అందరికి రాష్ట్ర ఆవరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాష మాట్లాడే జిల్లాలను కలిపి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, విభజన జరిగాక అమరజీవి పొట్టి శ్రీరాములు 50 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. ఇలాంటి మహనీయులను స్మరించు కుంటూ ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరికి సమ న్యాయం చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్‌పి అన్బురాజన్ మాట్లాడుతూ 1953లో అమరవీజి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు పటుపడ్డారని కొనియాడారు.

గౌరవవందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :

అనంతపురం డ్యాన్స్ స్టూడియో అర్జున్ భరద్వాజ్ నాట్య బృందం చేసిన భరతనాట్యం, కెజిబివి, కూడేరు చిన్నారులు చేసిన నమో నమో జగతి ఆంధ్రప్రదేశ్, అరవింద్ ఆర్ట్స్ అకాడమి చిన్నారులు అన్నమయ్య కీర్తనలు అదిగో అల్లదిగో అంటూ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులు, విద్యార్థులను మెమెంటోలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్‌అహ్మద్, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతిసాహిత్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, డిఆర్ఒ గాయత్రిదేవి, అడిషనల్ ఎస్‌పిలు విజయభాస్కర్‌రెడ్డి, హనుమంతు, సెబ్ అడిషనల్ ఎస్‌పి రామకృష్ణ, ఆర్డీఒలు గ్రంధి వెంకటేష్, రాణి సుష్మిత, సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, డిప్యూటి కలెక్టర్ సుధారాణి, డిఆర్‌డిఎ, హౌసి ంగ్ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిటిడబ్ల్యుఎ అన్నాదొర, మెప్మా పిడి విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, డిసిఎస్‌హెచ్ పాల్ రవికుమార్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రమణారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, జిల్లా టూరిజం అధికారం నాగేశ్వర్‌రెడ్డి, సివిల్ సప్లైస్ ఇన్‌చార్జ్ డిఎం నీలమయ్య, కలెక్టరేట్ ఎఒ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, విశ్వనాథ్, స్పందన తహశీల్దార్ శ్రీవాణి, వికలాంగుల సంక్షేమశాఖ పిడి ఎడి రసూల్, డిఎస్ఒ శోభారాణి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగఫలంతోనే తెలుగు రాష్ట్రం

- ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు : జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

గౌరవందం చేస్తున్న పోలీసులు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:

అలనాడు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగఫలితమే నేడు ప్రత్యేక తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రం అభివృద్ధివైపు పరుగులు తీస్తోందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తిలోని సాయి అరామం నందు రాష్ట్ర అవతరణ దినోత్సవంగా ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి తదితరలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం చేశారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం నందు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, డిఆర్ఓ కొండయ్య, ఆర్డిఒ భాగ్యరేఖ, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి మాధవ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు. తొలుత ధర్మవరం పట్టణంకు చెందని జ్యోతి ఇంగ్లీష్‌మీడియా పాఠశాల విద్యార్థినులు మాతెలుగుతల్లికి మల్లెపూ దండ గేయానికి నృత్యప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళుతున్నారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలు, వైద్యశాలలు, మల్టీపర్పస్ ఫెసిలిటీ గోడౌన్‌లు, జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం అమలు, ఆర్‌బికెలు, సచివాలయాల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా లక్ష్యసాధనకు కృషి చేసి రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు.

మిగతా 4లో..

ప్రతి రౌడీ షీటర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి

-ఎన్‌డిపిఎల్ కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి - అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి

డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎస్.వి. ఎస్.వి.మాధవ రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా పెంచాలని, క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యకలాపాలను గురించి ఎప్పటికప్పుడు ఆరాతీయాలని, అవసరమం మేరకు జోరువారి హాజరుకావాలని ఆదేశించాలని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి పోలీస్ అధికారులకు ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి డిఎస్‌పి కార్యాలయంకు తనిఖీ నిమిత్తం విచ్చేసిన డిఐజికి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డిఐజి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పిడి యాక్ట్ నమోదుకు ప్రపోజల్స్ పంపించాలని, ఎన్నికల సమయం దగ్గరపడుతున్నందున ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌డిపిఎల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రాథమిక స్థాయిలో నిఘా పెంచి కేసుల దర్యాప్తులో వేగం పెంచి త్వరగా కేసులు పూర్తి చేయాలని సూచించారు. ఫోక్సో కేసులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తద్వారా నిందితుడు కేసు నుండి తప్పించుకోవడానికి అవకాశం లేకుండా చూడాలన్నారు. స్పెషల్ మరియు లోకల్ చట్టాలపై పోలీస్ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, విజిబుల్ పోలిసింగ్, పెట్టీకేసులు, ఎన్ఫోర్స్‌మెంట్ వర్క్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో గ్రేవ్ కేసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముద్దాయిలకు తప్పనిసరిగా శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, డివిజన్ పరిధిలో పెండిగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిట్, రాబరీ, ప్రాపర్టీ, వాహనాల దొంగతనం, మిస్సింగ్, చీటింగ్, సైబర్ సంబంధిత నేరాలలో రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీసులు దృష్టి సారించాలన్నారు. ఎన్‌డిపిఎస్ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న వారెంట్‌లను ఎగ్జిక్యూట్ చేయాలని, జిల్లాలో అక్రమ మద్యం, గంజాయి, నాటుసార తదితర స్థావరాలపై పోలీసు, స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో బృందాలతో మెరుపు దాడులు చేసి సమూలంగా నిర్మూలించాలని, కర్ణాటక సరిహద్దు జిల్లా కావడం వల్ల కర్ణాటక మద్యం ప్రవేశించకుండా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలిసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు రోడ్లపై ఉండాలని, ప్రతి కేసు కూడా పోలీసులకు తెలియదు కాబట్టి ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని డిఐజి సూచించారు. అనంతరం పుట్టపర్తి పురవీధులలో కాలినడకన వెళ్ళి ట్రాఫిక్ పరిస్థితిపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో డిఐజితో పాటు ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి, అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, డిఎస్‌పి వాసుదేవన్, సిఐలు కొండా రెడ్డి, రాగిరి రామయ్య, రాజేంద్రయాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం గెలిచిందా.. రోగం గెలిచిందా..?

-బలవంతపు నిరసనలు చేసే అవసరం లేదని టిడిపి శ్రేణులు సంతోషంగా బాణసంచాలు కాల్చారు
- వైద్యచికిత్స కోసం కండీషన్ బెయిల్ ఇచ్చారు - చంద్రబాబు శాశ్వతంగా జైలులోనే ఉంటారు
- చంద్రబాబు చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా జైలుకు వెళ్లాలని కోరుకుంటున్నా.. - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు అయి రిమాండ్‌లో ఉన్న చంద్రబాబుకు కేవలం మెడికల్ గ్రౌండ్స్ కింద కోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చింది. న్యాయం గెలిచింది, అని చె ప్పే తెలుగుదేశం వారిని అడుగుతున్నా.. న్యాయం గెలిచిందా.. రోగం గెలిచిందా..? అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కండీషన్ బెయిల్‌పై విడుదల కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ బాణాసంచాలు కాల్చుకున్నారు. ఇంకా కొందరైతే పొట్టేళ్లు నరకడం, జంతు బలి చేయడం చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా హేయమైన చర్యలకు పాల్పడడం చాలా బాధాకరం. 73 ఏళ్ల వయస్సులో అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న చంద్రబాబు క్యాంట్రాక్ట్ ఐ సర్జరీ చేసుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు ధ్రువీకరణపత్రం ఇవ్వడంతో 28 రోజుల పాటు బెయిల్ ఇచ్చారు. వయసు రిత్యా అనేక జబ్బులు ఉన్న చంద్రబాబుకు మానవతా దృక్పథంతో కేవలం చికిత్స కోసమే కండీషన్ బెయిల్ ఇచ్చారు. బెయిల్ అంశంలో ఎక్కడా కూడా కేసు పూర్వపరాలు గురించి ప్రస్తావించలేదు. ముందు నుంచి కూడా కోర్టు ఎక్కడా కూడా కేసులో చంద్రబాబు పాత్ర లేదనే విషయాన్ని వెల్లడించలేదు. కోర్టు నమ్మింది కాబట్టే ఆయన్ను అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లిన తర్వాత ఆయన ఆదేశాలు అమలు చేస్తూ టిడిపి శ్రేణులు విజిల్స్ వేయడం, తట్టాలు, స్పూన్లతో సౌండ్లు చేయడం, కొవ్వొత్తుల ర్యాలీ చేయడం, కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేయడం తదితర విచిత్రమైన విన్యాసాలను నారా లోకేష్ ఆదేశాలతో చేపట్టారు. 54 రోజులపాటు బలవంతంగా నిరసనలు తెలియజేశారు. ఎన్నడూ రాజకీయాల్లోకి రాని వారు కూడా చంద్రబాబు, లోకేష్ ఆదేశాల మేరకు బయటకు వచిచ ఈ విచిత్ర విన్యాసాలు చేశారు. ఈ విచిత్ర విన్యాసాలకు చెక్ పడిందని, బలవంతపు నిరసనలు చేసే అవసరం లేదని టిడిపి శ్రేణులు సంతోషంగా బాణసంచాలు కాల్చారన్నారు.

రాప్తాడు నియోజకర్గంలో పొట్టేళ్లు నరికారు..

చంద్రబాబు కండీషన్ బెయిల్‌పై విడుదల కావడంతో అత్యుత్సాహంలో ఆ పార్టీ శ్రేణులు ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో సభ్య సమాజం తలదించుకునేలా పొట్టేళ్లు నరికారన్నారు. చంద్రబాబు చిత్రపటానికి పొట్టేళ్ల రక్తం చిందించారన్నారు. పైగా వాటిని వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారన్నారు. ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడ్డారు. నిజంగా వారికి చంద్రబాబు మీద ప్రేమ ఉంటే గుడికి వెళ్లి ప్రార్థనలు చేయొచ్చు. అన్న దానాలు చేయొచ్చు, స్వీట్లు పంచుకోవచ్చు, అంతేకాని ఇలా నీచాతినీచంగా వ్యవహరించారు.

మాధవ్ వ్యాఖ్యలు టీడీపీ వారు వక్రీకరించారు..

జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని దీంతో చంద్రబాబు రాజకీయంగా చనిపోతారని ఆయనకు ఉన్న జబ్బుల రీత్యా మృతి చెందుతాడని మాట్లాడి ఉండొచ్చు. అతేకానీ మేమైతే చంద్రబాబు ఇంకో 15 ఏళ్లు అయినా సంపూర్ణంగా బతకాలని కోరుకుంటున్నాం. ఆయన ఉన్నంత వరకు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారు. ప్రజల్ని మోసం చేయడంలో సిద్ధహస్తుడు ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం, చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు గెలిపిస్తూ ఉంటారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్న రోజున తెలుగుజాతిని నిట్టనిలువునా చీల్చిన చంద్రబాబు గురించి మాట్లాడుకోవడం దురదృష్టకరమన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకని ప్రజాధనాన్ని దోచుకున్న ఇలాంటి వ్యక్తికి వేసే శిక్షలు భవిష్యత్ రాజకీయ తరాలకు గుణపాఠంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. చంద్రబాబు చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా జైలుకు వెళ్లాలని కోరుకుంటున్నామన్నారు.

చంద్రబాబు బయటకు రావడంతో ప్రజల్లో ఎక్కడ చూసినా ఆనందం కనిపిస్తోంది

- ప్రజలంతా ఆయన ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని ఎదురు చూస్తున్నారు - బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, నవంబర్ 1 ప్రభాతవార్త

53 రోజులపాటు రాజమండ్రి జైల్లో అక్రమ నిర్బంధంలో ఉన్న చంద్రబాబు బయటికి రావడంతో ప్రజల్లో ఎక్కడ చూసినా ఆనందం కనిపిస్తోందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. టిడిపి అధిష్టానం సూచన మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత నిర్వహించారు. రాప్తాడు మండలం గంగులకుంట గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి ప్రజలకు వివరిస్తూ వాటి ద్వారా ఎంత లబ్ది జరుగుతుందన్నది తెలియజేశారు. చంద్రబాబు ఎంతో దూరదృష్టితో ఈ పథకాలను తీసుకొచ్చారని ఆయన ఒక్కసారి హామీ ఇచ్చారంటే అన్ని ఆలోచించి ఇస్తారని పరిటాల సునీతప్రజలకు వివరించారు. ఇప్పటికే నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అదో గతిపాలైందని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సునీత వ్యాఖ్యానించారు. అందుకే కచ్చితంగా ఈ సారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష అన్ని చోట్ల కనిపిస్తోందని ఆమె అన్నారు. చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపించడంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని సునీత అన్నారు. అందుకే ఆయన జైలు నుంచి బయటకి వచ్చి తర్వాత ప్రతి ఊరు వాడ సంబరాలు మిన్నంటాయన్నారు. చంద్రబాబుని అక్రమంగా నిర్బంధించిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని సునీత అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నేటి నుంచి 45 రోజులు పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. పార్టీ నాయకులు కూడా ఎన్నికల వరకు విశ్రమించవద్దని చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయడమే మన లక్ష్యమని సునీత సూచించారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

వార్త జాతీయ దినపత్రికకు
రిపోర్టర్స్ కావలెను
అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న
వార్త జాతీయ దినపత్రికకు
ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.
తాడిపత్రి రూరల్, పెద్దపప్పూరు,
పెద్దవడుగూరు, వజ్రకరూరు
: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో
04-11-2023న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు
వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్

అమరజీవి త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

అమరజీవి త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు తెలుగు జాతి ఉన్నంత వరకు శ్రీరాములు ఆత్మ బలిదానం మరువలేనిది రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి కళ్యాణదుర్గంచల్లా కాంప్లెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేకంగా రాష్ట్రము ఉండాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగంచేసి తమిళనాడు నుంచి విడిపోయి ఆంధ్రప్రదేశ్‌గా ఏరాపటుకు కృషి చేసి తెలుగు వారి హృదయాలలో చెరగని మ ఉద్ర వేసుకుని అమరజీవిగా ఖ్యాతి గడించిన పొట్టి శ్రీరాములు ఆత్మ శాంతి కలగాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్ట్ లింగప్రసాద్, ప్రిన్సిపాల్ మల్లికార్జున, మల్లికార్జున బాబు,ఓబుళరాజు, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలీనా చౌదరి, రోజ్లీ రాజేష్, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, బిఎస్ఎన్ఎల్ ఇంజినీర్ నారాయణ, మల్లికార్జున, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ హరి, చాక్లెట్ గుప్తా, మురళీ, తప్పాల్ బాబా, పాస్టర్ జాన్‌పాల్, ప్రెస్కిల్లా తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఉరివేసుకుని యువకుడు మృతి

శెట్టూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

మృతి చెందిన యువకుడు మాల అభిషేక్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని కైరేవు గ్రామానికి చెందిన మాలఅభిషేక్ (21) తండ్రిపేరు మాల మల్లికార్జున అను అతను గత రెండు నెలల నుంచి తన ముఖముపై మొటిమలు రావడంతో ట్రీట్‌మెంట్ తీసుకున్నాడని అయితే మొటిమలు నయం కాకపోవడంతో తనను ఎవరూ పెళ్లి చేసుకోరని ఉద్దేశ్యంతో నవంబర్ 1న ఉదయం సుమారు 7:30గంటల సమయంలో తనఇంట్లో తల్లిదండ్రులు పొలం పనుల నిమిత్తం పొలంకు పోయిఉండగా ఇంటిలో ఎవరులేని సమయంలో తనకు మొటిమలు నయం కానందున తనను ఎవరు పెళ్లి చేసుకోరని మనస్థాపం చెంది బాత్రూం పైకప్పుకు గల ఇనుప పైపుకు తాడుతో ఉరివేసుకుని చనిపోయాడు. దీనిపై మృతుని తండ్రి మాల మల్లికార్జున(50) తండ్రి లేట్ మైలారప్ప ఫజర్యాదు మేరకు శెట్టూరు పోలీసులు ఎస్‌హెచ్‌ఓ బివి.ఆంజినేయులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయ అదనపు భవనానికి 10వేల విరాళం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో విశ్రాంతి అదనపు భవనానికి పంచాయితీ కార్యదర్శి కరణం సూర్యనారాయణ తనవంతుగా రూ.10వేలు ఆ సంఘం సభ్యులు అందజేశారు. అనంతరం సభ్యులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు శివప్రసాద్, తిప్పేస్వామి, మారెన్న, నాగరాజు, నరసింహులు, భగవాన్ దాస్, చిన్నప్ప, ఫకృద్దీన్, కృష్ణంరాజు, హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థి దశనుండే తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలి యస్ఐ

బ్రహ్మసముద్రం నవంబర్ 01 ప్రభాతవార్త,

ఫోస్టర్‌లను విడుదల చేస్తున్న యస్ఐ పరశురాముడు

విద్యార్థి దశనుండే తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని యస్ఐ పరశురాముడు అన్నారు. మండల కేంద్రంలోని బాలయోగి గురుకుపాఠశాల విద్యార్థినులతో సైబర్‌క్రైం, ట్రాఫిక్‌రూల్స్‌పై అవగాహన కార్యక్రమంలో యస్ఐ పరశురాముడు మాట్లాడుతూ విద్యార్థిదశలోనే సమాజంలో మహిళలు మనుగడ సాగించాలంటే సమాజంలోని మంచిచెడులను గ్రహించి వాటివలనవచ్చే ప్రమాదాలను ఎదుర్కోవాలని అన్నారు.ట్రాఫిక్ రూల్స్ ప్రతిఒక్కరూ తెలుసుకొంటే ప్రమాదాలు జరగవని తెలిపారు.ప్రతిఒక్కరూ దిశాయాప్‌ను డౌన్‌లోడ్‌చేసుకొని చేయించి మహిళల రక్షణకు ఎంతగానో ఉపయోగపడే దిశయాప్ ప్రమాదాలలో మహిళలను రక్షిస్తుందని విద్యార్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవతమ్మ,టీచర్‌లు పాల్గొన్నారు.

బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం

బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల వైకాపా నాయకులు

అనంతపురం జిల్లాలో వైఎస్ఆర్ మండల నాయకులు ఎంపిపి పెద్దన్న, పార్టీ అధ్యక్షులు నరసన్న ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో 31 మండలాలు బెలుగుప్ప మండలం కరువు మండలంగా ప్రకటించ లేదని అందుకుగాను బుధవారం మా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని జెసికి తెలిపారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలియజేసి కరువు మండలంగాప్రకటించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో బెలుగుప్ప వైకాపా నాయకులు సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

పదవీ బాధ్యతలు చేపట్టిన ఈఓఆర్డి

బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త

పదవీ బాధ్యతలు చేపడుతున్న ఈఓఆర్డి

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయానికి బుధవారం రోజు ఎం.మాధవరెడ్డి ఈఓఆర్డిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి మాట్లాడుతూ.. ఈఓఆర్డి పదవి చేపట్టిన అధికారిని తనకల్లు మండలంలో పంచాయితీ కార్యదర్శి గ్రేడ్-2 నుంచి ప్రమోషన్ పొందడం వల్ల ఈఓఆర్డిగా పదవి చేపట్టారని, మండలంలో ఉండే అన్ని గ్రామాలకు అన్ని సౌకర్యాలను చూస్తానని ఆయన తెలిపారు.

అందరి ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

హిందూపురం టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

మాట్లాడుతున్న దీపికావేణు

రాష్ట్రంలోని ప్రజలందరి ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. బుధవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వవార్డు ఇందిరానగర్ అర్బన్ క్లీనిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని దీని ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య భద్రతపై మరింత ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇప్పటికే విద్య, వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. పేదవారి ఆరోగ్యానికి పెద్ద భరోసా నింపడమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల ద్వారా స్థానికంగా వుంటున్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి వున్న జబ్బులను నయం చేసే విధంగా వైద్య సేవలు అందించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదవారి ఆరోగ్యంపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ సునీత, వెంకటేష్‌రెడ్డి, వైసిపి పట్టణ బి బ్లాక్ కన్వీనర్ నరేష్, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవం

హిందూపురం టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దీపికావేణు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం బుధవారం హిందూపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. హిందూపురం వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికావేణు పట్టణంలోని చిన్న మార్కెట్ కూడలిలో వున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాల్ని గుర్తు చేసుకున్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహీరదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయులని కొనియాడారు. ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గం ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

హిందూపురం టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఆంధ్రరాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని హిందూపురం ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని చిన్న మార్కెట్ కూడలి వద్ద వున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగమూర్తి, బాషా ప్రయుక్త రాష్ట్రాల ఆధ్యుడు, మహనీయుడని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహా వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జెపికె రాము, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపరిపూర్ణానందస్వామి జన్మదినం

హిందూపురం, నవంబర్ 1 ప్రభాతవార్త

అన్నదానం చేస్తున్న దృశ్యం

ధర్మం కోసం జీవితాన్ని సైతం త్యాగం చేసిన శ్రీపరిపూర్ణానంద స్వామి జన్మదినం బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీపరిపూర్ణానంద స్వామి జన్మదినం పురస్కరించుకుని హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని చిన్నమార్కెట్ కూడలి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతి, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సీడ్ బోర్డు డైరెక్టర్ రమేష్‌రెడ్డి, హరి, తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, రామాంజినేయులు, జనార్ధన్, బాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

లేపాక్షి, నవంబర్ 1 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ

ఆటో వాహన డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం చేయవచ్చని ఎస్ఐ గోపి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అతివేగాన్ని తగ్గించాలన్నారు. పరిమితి వేగంతో వెళితే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలో ఎక్కించరాదన్నారు. ఇటీవల కాలంలో ఆటో ప్రమాదాలు పెరుగుతున్నాయని, వాటి నివారణకు ప్రతి ఆటో డ్రైవర్ సహకరించాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించకపోతే వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం శిక్ష వేసేందుకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. అదేవిధంగా సాయంత్రం మండల పరిధిలోని రౌడీషీటర్లకు ఎస్ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రౌడీషీటర్లు తమ పరిమితులను దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రౌడీషీటర్ల ద్వారా గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీలకు అతీతంగా రౌడీషీటర్లు మెలగాలని సూచించారు. లేనిపక్షంలో అరెస్ట్ చేసి జైలుకు పంపేందుకు కూడా వెనుకాడమన్నారు. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని వారికి ఎస్ఐ సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంజిఎం విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

హిందూపురం, నవంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలో మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యా రు. స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ ఆధ్వర్యంలో నిర్వహించి న ఎంపిక పోటీలకు ఎంజిఎం పాఠశాల నుండి 5 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 4వతేదీ నుండి కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరులో జరిగే పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు హెచ్ఎంతో పాటు పిడి లోకనాథ్, సురేష్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

5 మంది జూదరులు అరెస్ట్

-నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

చిలమత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

మండలంలోని హుస్సేన్ పురం గ్రామ శివారులో జూద మాడుతున్న వారిని బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారంమేరకు సిబ్బంది తోకలిసి దాడులు జరిపి జూదమాడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 24,530 రూపాయల నగదుతో పాటు 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కదిరి దేవరపల్లి తిరుపతి రైలు తాత్కాలికంగా నిలిపివేత

కంబదూరు,నవంబర్ 1,ప్రభాతవార్త:

కదిరిదేవరపల్లి తిరుపతి రైలును తాత్కాలికంగ నిలిపివేస్తున్నట్లు రైల్వే శాఖ అధికారులు బుధవారం మీడియాకు తెలిపారు.ఓబుళాపురం రాయదుర్గం మధ్యంలో రైల్వే ట్రాక్ పనులు నేపథ్యంలో ఈ నెల 3వ తేది నుంచి 30 వ తేది వరకు రైల్ సేవలు అందుబాటులో ఉండవని రైల్వే శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ విషయాన్ని రైల్వే ప్రయాణికులు గమణించాలని కోరారు.

ప్రజారక్షణ భేరి బస్సుయాత్రను విజయవంతం చేయండి

పుట్టపర్తిటౌన్, నవంబర్ 01, ప్రభాతవార్త

ప్రజారక్షణ భేరి బస్సుయాత్రను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్ కోరారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గురువారం పామిడి, అనంతపురం, రాప్తాడు, పెనుకొండ, హిందూపురం, పుట్టపర్తిల్లో ఈ బస్సు యాత్ర సాగుతుందన్నారు. పుట్టపర్తికి రాత్రికి బస్సు యాత్ర చేరుకుంటున్నందున నాయకులు ఇక్కడే బస చేస్తారని, 3వ తేదిన నల్లమాడ, కదిరి మీదుగా మొలకల చెరువు, అన్నమయ్య జిల్లాలోకి ఈ బస్సు యాత్ర ప్రవేశిస్తుందన్నారు. ఈ బస్సు యాత్రలో కేంద్ర రాష్ట్ర సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం తదితర అనుబంధ సంస్థల నాయకులు పాల్గొంటారన్నారు. ప్రధానంగా ప్రజల సమస్యల పరిష్కారం చేయవలసి ఆవశ్యకత గురించి నాయకులు వివరిస్తారని, ఆయా ప్రాంతాలలో జరిగే బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆర్‌టిసి లక్కీడ్రా స్కీమ్‌లో బహుమతులు

లక్కీడ్రాను తీస్తున్న ఆర్‌టిసి అధికారులు

పుట్టపర్తిటౌన్, నవంబర్ 01, ప్రభాతవార్త

ఆర్‌టిసి పుట్టపర్తి డిపో నుండి ముదిగుబ్బ రూట్‌లో ప్రవేశపెట్టిన గిఫ్ట్ స్కీంకు సంబంధించి ప్రయాణికుల సమక్షంలో లక్కీడ్రా తీయబడిందని డిపో మేనేజర్ ఇనాయతుల్లా తెలిపారు. బుధవారం పుట్టపర్తి బస్ స్టేషన్ ఆవరణంలో ఈ లక్కీడ్రా తీయబడింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, గత నెల అక్టోబర్‌లో ఈ స్కీమ్ ముదిగుబ్బ రూట్‌లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రయాణికులు ఆర్‌టిసిలోనే ప్రయాణించాలనే ఉద్దేశ్యంతో ఈ లక్కీడ్రా ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ రోజున తీసిన డ్రాలో విజేతలుగా కొత్తకోటకు చెందని రమేష్, ముదిగుబ్బకు చెందిన లిఖిత, బుక్కపట్నంకు చెందిన రాజేంద్రప్రసాద్‌లు గెలుపొందినట్లు తెలియజేశారు. వీరికి ఆకర్షణీయమైన బహుమతులు పంపిణీ చేశారు. ప్రయాణికులు ఆర్‌టిసిలోనే ప్రయాణించాలని డిఎం కోరరాఉ. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ పెద్దన్న, వివిధ యూనియన్‌ల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి ఎంపిపి విరాళం



దేవాలయ కమిటీ సభ్యులకు విరాళం అందిస్తున్న ఎంపిపి శ్రీధర్ రెడ్డి

బుక్కపట్నంరూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలోని ఆర్‌డిటి కాలనీలో సీతారామాలయ నిర్మాణానికి బుక్కపట్నం మండల ఎంపిపి శ్రీధర్ రెడ్డి విరాళం అందించారు. ఈ మేరకు బుధవారం ఇందుకు సంబంధించిన మొత్తాన్ని దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు.

పేదల గుడిసెలు తొలగింపు చర్యలు హేయం...

అడ్డుకున్న నాయకులను అరెస్ట్ చేయడం దారుణం....- సిపిఎం పార్టీ

గుంతకల్లు, నవంబర్ 01 ప్రభాతవార్త

నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలోని పేదల నివాసాల గుడిసెల తొలగింపు చర్యలు హేయంగా ఉందని, వారికి అండగా నిలిచి అడ్డుకున్న తమ పార్టీ శ్రేణులను అరెస్ట్ చేయడం వంటి చర్యలు చాలా దారుణమని సిపిఎం పార్టీ శ్రేణులు విమర్శించారు. బుధవారం స్థానిక పొట్టిశ్రీరాములు కూడలి వద్ద వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు శ్రేణులు మాట్లాడుతూ అటు రెవెన్యూ అధికారులు, ఇటు పోలీస్ యంత్రాంగం కల్లూరు గ్రామంలోని పేదల నివాసాలుగా ఉన్న గుడిసెల తొలగింపు చర్యలకు పాల్పడిన తీరు హేయంగా ఉందన్నారు. ప్రభుత్వ స్థలంలో గత నాలుగేళ్ల క్రితం నుండి పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న తీరులో అధికారులు మాత్రం ఇక్కడ నివాసాలు ఉండకూడదంటూ పలుమార్లు హెచ్చరికల బెదిరింపులకు పాల్పడుతూ ప్రస్తుతం దాడిగా గుడిసెలను తొలగింపు చర్యలకు పాల్పడటం హేయంగా ఉందన్నారు. అధికారుల చర్యల పట్ల సమాచారంతో హుటాహుటిన పేదలకు అండగా తమ పార్టీకి చెందిన జిల్లా కార్యదర్శి రాంభూపాల్‌తో పాటు పలువురు శ్రేణులు సదరు సంఘటన స్థలంకు చేరుకుని ప్రశ్నించారన్నారు. దీంతో ఘర్షణ వాతావరణంకు దారితీసే చర్యలకు పాల్పడిన అధికారులు తమదైనశైలిలో పోలీసు యంత్రాంగంను రెచ్చగొట్టి లాఠీచార్జీ చర్యలకు సిద్ధం కావడంతో పాటు అక్రమ అరెస్టులకు దారితీయడం దారుణంగా ఉందన్నారు. ఏదిఏమైనా ఆయా పేదలకు న్యాయం జరిగేలా న్యాయపోరాటం చేస్తామని, అక్రమంగా అరెస్ట్ చేయడంను తీవ్రంగా ఖండిస్తున్నామని, భేషరుతుగా తమ పార్టీ శ్రేణులను విడుదల చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సభ్యులు మారుతిప్రసాద్,కసాపురం రమేష్,జగ్గిలి రమేష్,సాకే నాగరాజు, రంగమ్మ,తిమ్మప్ప,చంద్ర,ఓబులేసు,అబ్దుల్లా,వెంకీ,చెర్రి,షాషా,సూరి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

గుంతకల్లు, నవంబర్ 01 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్యసంఘంసభ్యుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహంకు పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గోపాజగదీష్,పసుపుల హరిహరనాథ్,కె.కృపాకర్,జయంతి వెంకట్,పువ్వాడ శ్రీనివాసులు, దారా రాము,మేడం వెంకటేష్, రాజావెంకటరమణ,నామా సుధాకర్‌గుప్త, చిత్రాల రమణ, గుండా విజయ్‌కుమార్, జయంతి రాకేష్‌కుమార్,ఇల్లూరు వెంకట సోమనాథ్,పరుచూరి చెన్నకేశవులు,కోటామల్లికార్జున,గుండా సుధాకర్‌గుప్త, వేల్చూరి రవి తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ళు అరెస్ట్

బుక్కపట్నం రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని మారాల గ్రామంలో పేకాట స్థావరంపై బుక్కపట్నం ఎస్ఐ తన సిబ్బందితో కలసి దాడి చేశారు. పోలీసులు అందించి మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మారాల గ్రామాలో స్థావరం ఏర్పాటు చేసుకొని పేకాట ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.20,900ల రూపాయలను స్వాధీనం సీజ్ చేసినట్లు తెలియజేశారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

సీపీఎం నాయకులపై పోలీసుల దౌర్జాన్యాన్ని ఖండించిన సీపీఐ నాయకులు

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

మాట్లాడుతున్న సిపిఐ నేత

ఇల్లులేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిశలు ఏర్పాటు చేసుకుని బ్రతుకులీడుస్తుంటే పోలీసు బలగాలు మోహరించి జెసిబిలతో గుడిసెలు కూల్చి వేయడం దుర్మార్గమని ఇదేమిటని ప్రశ్నించిన సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, ఇతర నాయకులను అరెస్టు చేయడం పోలీసుల దౌర్జన్యానికి నిదర్శనమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లాకార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మీడియాకు వేరువేరుగా ప్రకటన విడుదల చేశారు. గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను పోలీసులు, రెవెన్యూ అధికారులు జెసిబిలతో తొలగించడం వైసీపీ దౌర్జన్యపాలనకు నిదర్శనమన్నారు. దళిత నాయకురాలు ఎమ్మెల్యేగా ఉన్న శంగనమల నియోజకవర్గంలోనే దళిత, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు అన్యాయానికి గురవుతుంటే జగన్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ సిపిఐ నాయకులు సూటిగా ప్రశ్నించారు. సీపీఐ నరేంద్ర రెడ్డి సిపిఎం నాయకులకు క్షమాపణ చెప్పాలని వారిపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని జగదీష్, జాఫర్‌లు డిమాండ్ చేశారు.

ఘనంగా కాళిదాస జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ట్స్ కళాశాల సంస్కృత విభాగం ఆధ్వర్యంలో బుధవారం తారీఖున కాళిదాస జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రన్సిపాల్ ఆశావాది శశాంకమౌళి, సంస్కృత ఉపన్యాసకులు డా.సుధామ వంశీలు ప్రసంగిస్తూ అన్ని కాలాలలోనూ మనిషికి ఆనందాన్ని ఇస్తుంది. ఊహ, ఊహ ద్వారా మనిషి ఎంతో పారవశ్యానికి లోకనవుతారు. అంతేకాక పురాకవినాం గణనా ప్రసంగే అనే మాటకు నిలువెత్తు నిదర్శనం కాళిదాస మహాకవి అని, మీరు సంస్కృతంలో రచించిన మేఘసందేశం, అభిజ్ఞాన శాకుంతలం చిరస్థాయిగా నిలిచిపోయే మహత్తర

వర్గీకరణ సాధన కోసం నవంబర్ 11న ఛలో హైదరాబాద్
- ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ రాక

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

నవంబర్‌లో జరగబోవుపార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల విశ్వరూప మహా సభ నిర్వహిస్తున్నాం. ఈ సభకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతారని ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడంలో భాగంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ఆధ్వర్యంలో అనంతపురంజిల్లా వ్యాప్తంగా మాదిగ ఉద్యోగుల రథయాత్ర చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో 13 రోజులుగా 21 గ్రామాల్లో ఛలో హైదరాబాద్ ప్రచారం నిర్వహిం చడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్పగారి గంగాధర్, జిల్లా అధ్య క్షులు మన్నెసాకుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరావు, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, నగర ప్రధాన కార్యదర్శి కొడవండ్ల నారాయ ణస్వామి, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా కార్యదర్శి హరి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు రొక్క రూపాయిల శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేతలు

అమరజీవి త్యాగఫలితమే ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం

పామిడి, నవంబర్ 01 ప్రభాతవార్త

అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.నారాయణమూర్తి, రైస్ మిల్స్ అసోషియేషన్ రాష్ట్ర నాయకులు భాస్కర్‌గుప్తా పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించిన ఆర్యవైశ్యులు తెలుగు తల్లి, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహాను భావులు త్యాగాలు చేయటం ద్వార ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందని ఈక్రమంలో అమరజీవి చేసిన కృషి మరువ లేనిదని కొనియాడారు. ఆంధ్రప్ర దేశ్ ఆవిర్భావం కోసం అనేక పోరాటాలు చేసి అమరజీవిగా గుర్తింపు పొందిన పొట్టిశ్రీరాములు ఆశయాలకు అనుగుణం గా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అమరజీవి త్యాగఫలితంగా ఆవి ర్భవించిన ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోవటం బాధాకర మన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహా దారులు బి.వి.రత్నమయ్య, అధ్యక్షులు ఉపేంద్ర, ఉపాధ్య క్షులు నల్లయ్య, కార్యదర్శి శివరం గయ్య, సహాయ కార్య దర్శులు రా మ్మోహన్, సుధాకర్, లక్ష్మయ్య, సతీష్, అమర్‌నాథ్, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

రక్తదానం మహాపుణ్యకార్యం
- జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్

పామిడి, నవంబర్ 01 ప్రభాతవార్త

రక్తదానం మహాపుణ్యకార్యం అని జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం జనసేనపార్టీ సౌజన్యంతో అభయ ట్రస్టు వారు రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్తూ సమాజాభివృద్ధిని ఆకాంక్షిస్తూ సేవా కార్యక్రమాలకు పునరింకితం కావాలని సూచించారు. జనసేనపార్టీ ద్వార సామాజిక సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఉపయోగార్థం కార్యకళాపాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ రక్తదానం చేయటం ద్వార మరొకరికి పునర్జన్మను ప్రసాదిం చటం జరుగుతుందని అందువల్ల ప్రతిఒక్కరూ రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిపికెట్స్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, స్టాఫ్ నర్స్, జనసేనపార్టీ, అభయ ట్రస్టు సభ్యులు, ఆటోడ్రైవర్లు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేనపార్టీ నేత మునగల అనీల్‌కుమార్

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ రచ్చబండ కార్యక్రమం

బుక్కరాయసముద్రం, నవంబర్ 1 ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ రచ్చబండ కార్యక్రమం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బుదవారం గౌరయ్య కొట్టాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు,ముంటిమడుగు కేశవరెడ్డి,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు,మాజి జడ్పిటీసీ రామలింగారెడ్డి, మండల కన్వీనర్ అశోకుమార్ ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భ ంగా వారు మాట్లడుతూ 2024లో వచ్చేది తెలుగుదేశంపార్టీ అదికారిలోకి వస్తుంది.టిడిపి చేపట్టే కార్యక్రమాలు ఈ విదంగా ఉన్నాయి తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాదికి 15000 రూపాయలు,ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతిస్త్రీకి నెలకు 1500 రూపాయలు,దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం,20లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 ని రుద్యోగ భృతి,ప్రతి రైతుకు ఏడా దికి 20,000 ఆర్థిక సహాయం తది తిర పథకాలతో పా టు ప్రతి ఇం టికి ఏడాదికి 1,22000 రూ పాయలు ఆర్థిక సహాయం చేయ బోతున్నారని పైన తెలిపిన పథ కాలను ఇంటింటికి తెలియ జేస్తు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి నాయకులు మాజి సర్పంచు లక్ష్మి నారాయణ, ఎస్‌నారాయణ స్వామి, కేశన్న, నారాయ ణస్వామి యాదవ్, మల్లికార్జునరెడ్డి, ఆదిశేషయ్య యా దవ్, నరేంద్ర యాదవ్,మాజి ఎంపిటీసీ చెరుకూరి నారాయణస్వామి, పటే ల్‌బూసి,మాజి డీలర్ జింకాశివా,ఎర్రిస్వామి, బాబయ్య, విజయలక్ష్మి, రంగ మ్మ,చెదుళ్ళ మాజి సర్పంచు గుర్రప్ప, చితంబరి,శివా తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

టిడిపి మ్యానిఫెస్టులో పథకాలను వివరిస్తూన్న టిడిపి నాయకులు

సి.పి.ఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

బుక్కరాయసముద్రం నవంబర్ 1 ప్రభాతవార్త

పేదలకు అండగా ఉన్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పై దురుసుగా ప్రవర్తించి, కోర్టు ఉత్తర్వులను దిక్కరించిన ఇటుకలపల్లి సిఐ నరేంద్రరెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి,పేదలు వేసుకున్న గుడిసెల ను దౌర్జన్యంగా తొలగించి కోర్టు ఆదేశాలను దిక్కరించిన సిఐ ని విధుల నుండి తొలగించాలని బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాడిపత్రి అనంతపురం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్,జిల్లా కమిటీ సభ్యులు క్రిష్ణమూర్తి,మండల కార్యదర్శి కుళ్ళాయప్ప,ముఖ్య అతితు లుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ పేదల గుడిసెలను అదికార పార్టీ అధికారులు దౌర్జన్యంగా బలిచేశారు.గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో గత 4 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిసూన్నారు.ఈ విషయం కోర్టువరకు పోవడంతో 2022లో హైకోర్టు గుడిసెలను తొలగించరాదని కోర్టు ఉత్తర్వులు జారిచేసినా వాటిని పట్టించు కోకుండా అదికార పార్టీ నాయ కుల ఒత్తిడితో 4లుగు జెసిబిలతో వందలాది మంది పోలీసుల బల గాలతో గుడిసెలను కూల్చి చేశారు.పేదలకు అండగా నిలబడ్డ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పై సిఐ దౌర్జన్యం చే సి చెయ్యి చేసుకోడం చూస్తే అదికార పార్టీ అరాచాకాలకు అండగా వారికి ఊడి గం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు రైతు సంఘం నాయకులు శివారెడ్డి,శ్రీని వాసులు ,చెన్నారెడ్డి, నల్లప్ప,సంజీ వరెడ్డి, నాగేంద్ర, నెట్టి కంటి, చెన్నప్ప, వెంకకొండన్న, హరి, చిన్న గంగయ్య, వన్నూరప్ప తదితిరు లు పాల్గొన్నారు.

రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

14వ బెటాలియన్‌ల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

బుక్కరాయసముద్రం నవంబర్ 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని 14వ బెటాలియన్‌లో బుధ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం వేడుకలు కమాండెంట్ గంగాధరరావు ఐపియస్,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమాండంట్ జాతీయ జెండాను ఆవిష్కరించి,పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూల మాలలువేసి నివాళలు అర్పించారు.అనంతరం ఆయన మాట్లడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మబలిదానంను గుర్తుచేశారు.ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం ఆమరణ నిరహార దీక్షచేసి ప్రాణాలర్పించి అమర జీవి అయిన మహనీయుడు.భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవాడని ఆయన గొప్పతనంను కొనియాడారు. మద్రాసు ప్రోవిన్సు నుంచి విడిపోయి మొదటి బాషా ప్రయుక్త రాష్ట్రంగా 1956 నవంబర్ 1న ఏర్పడిందని సిబ్బందికి తెలియజేశారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవములో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, చర్చగోష్ఠి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,పోలీసు సిబ్బంది పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరిస్తున్న పోలీసు అదికారులు

అందరికి రక్ష... ఆరోగ్య సురక్ష - సర్పంచ్,ఎంపిపి.జెడ్పిటిసి,పంచాయితీ కార్యదర్శి

అనంతపురం రూరల్,
నవంబర్ 01 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రజలందరికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పిటిసి చంద్రకు మార్, గ్రామ సర్పంచ్ మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి,పంచాయితీ కార్యదర్శి ఇదయతుల్లా తెలిపారు. బుధవారం అనంత రూరల్ మండలం కామారుపల్లి గ్రామంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పిటిసి చంద్రకుమార్ హజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు.తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగ నీరీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మండల వ్యాప్తంగా ప్రతి ఇంటీకి వైద్య సిబ్బంది సందర్శించి బీపి,షుగర్,లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గత లో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ వహించలేదని జగన న్నకు రుణపడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో 580 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు అందజేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున, ఎంపిడిఓ వై.పుల్లయ్య, కార్యదర్శి ఇదయతుల్లా, నాయకులు రోసిరెడ్డి, వెంకట రాముడు, జనార్దన్‌రెడ్డి,సచివాలయ కన్వీనర్లు డాక్టర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు,వలంటర్లీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న దృశ్యం.

మందులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

కంటీ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు.

ఉపాధ్యాయునిలపై విధించిన సస్పెన్షన్ ఎత్తి వేయాలి
- పని సర్దుబాటులోని అవకతవకలను సరిద్దిద్దాలి - వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

ఇటీవల విద్యాశాఖ మ ఉఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా అనంతపురం రూరల్ మంలడంలోని ఎంపిఎస్ తారకరామ్‌నగర్, ఆత్మకూరు మండలంలోని ఎంపిపిఎస్, పి.యాలేరు పాఠశాలలను సందర్శించడం జరిగింది.

ఈసందర్భంగా పి.జయమణి పిఎస్ హెచ్ఎంని, టీచర్ భాగ్యలక్ష్మిని సస్పెన్షన్ చేయడం జరిగింది. కాబట్టి చిన్నచి న్న కారణాలతో ఉపాధ్యాయులను సస్పెన్షన్‌కు గురిచేయడం సరికాదని, వెం టనే వారిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని జిల్లా విద్యాశాఖ అధి కారి ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇటీవల జరిగిన పని సర్దుబాటు ప్రక్రియలో జరిగిన అవకతవకలను వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు.

నాని, ఆర్జివి, సంయుక్త మీనన్‌లతో జీ తెలుగు కుటుంబ అవార్డులు పార్ట్-2

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషి చేసే ఛానల్ జీ తెలుగు నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం వలె 2023 సంవత్సరానికిగాను ఇటీవలే టాలీవుడ్‌ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డులు ఉత్సవాన్ని నిర్వహించింది. మహిళలప్రాధాన్యత ఇనుమడించేలా ప్రత్యేకమైన పింక్ కార్పెట్; జీ తెలుగు కుటుంబ అవార్డుల ప్రధానోత్సవం పార్ట్-1 ప్రేక్షకులను అలరించింది. ఇక, ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ ఆదివారం మీ ముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణాలు, మరపురాని అనుభవాలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ అయిన ప్రదీప్ మాచిరాజు-రస్మీ గౌతమ్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఇక, ఈ సందర్భంగా సీరియల్స్, జీ తెలుగు కుటుంబంపై ఆర్జివి ప్రశంసలు కురిపించారు. నేచురల్ హీరో నాని రాకతో కార్యక్రమం మరింత సరదాగా మారింది. ప్రముఖ యాంకర్ సుమ, రాజీవ్ కనకాల తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఈ అ వార్డు వేదికపైనే జరుపు కున్నా రు. వీరి ప్రేమ కథకు ప్రేక్షకు లు ఆనందంతో ఉబ్బి తబ్బి బయ్యారు. ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసేలా ద్రైపదిగా నయని నటన, రష్మీ, కావ్య కళ్యాణ్‌రామ్‌ల అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులను ఉర్రూ తలూగించారు. ఉత్తమ యాం కర్, ఎవర్ గ్రీన్ కపుల్, పాపులర్ మేలోఫేస్ వంటి అవార్డులతోపాటు మరిన్ని అవా ర్డులతో నటీనటులను సత్కరించింది. జీ తెలుగు సరదాగా సాగిన ఈ కార్యక్రమానికి బుల్లి తెర నటీ నటులతోపాటు టాలీవుడ్ తారలు, ప్రముఖులు హాజరై మరి ంత కళను జోడించారు. నవం బర్ 5న సాయంత్రం 6 గం టలకు జీ తెలుగులో ప్రసా రమయ్యే జీ కుటుంబం అవార్డులు పార్ట్-2లో నైట్ ఆఫ్ గ్లిట్జ్ అండ్ గ్లామర్‌ను సెలబ్రేటీ చేసుకుంది. అంగ రంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, సుహాస్, పాయల్ రాజ్పుత్, తరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగు కుటుంబ అవార్డులు పార్ట్-2 పోస్టర్

49వ డివిజన్ ఇందిరానగర్‌లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ
- కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించాలి
- ఆదేశించిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, నవంబర్ 1 ప్రభాతవార్త

చంద్రబాబుతోనే రాష్ట్ర పురోగాభివృద్ధి సధ్యమని, మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. బుధవారం 49వ డివిజన్ ఇందిరానగర్‌లో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందించి భవిష్యత్తు గ్యారంటీ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్క ఏడాదికి 15వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువ గళం నిధి నుంచి నెలకు 3వేలు, ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం, ఇంటింటికీ మంచి నీరు పథకం కింద ప్రతి ఇంటికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూకల్పన గురించి ప్రజలకు వివరించారు. ప్రతి యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్ చార్జ్‌లు ప్రతిరోజు మూడు గంటల సమయం వెచ్చించి పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. కార్యక్రమం లోసాకే గం పన్న, ఆదినారాయణ, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, వన్నూరు, ముక్తియార్, టైలర్ శీనా, సుభాష్ చంద్రబోస్, బొమ్మినేని శివ, జేయం బాషా, రామసుబ్బమ్మ, పవన్‌కుమార్, ముభారక్, అనీఫ్, నాగరాజు, జావీద్, రమేష్‌బాబు, సంజీవులు, తెలుగు మహిళలు స్వప్న, విజయ్‌శ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, జానకీ, దళవాయి రమాదేవి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, మహేశ్వరి, పద్మావతి పరిదా బేగం, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తున్న దృశ్యం

చంద్రబాబుకు బెయిల్‌తో టిడిపి శ్రేణులు పూజలు
- రామాలయంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు

అనంతపురం అర్బన్, నవంబర్ 1 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హై కోర్టు మద్యంతర బెయిల్ జారీ చేయడంతో టిడిపి శ్రేణులు రుద్రం పేటలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు బెయిల్‌పై విడుదల పురస్కరించుకుని అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠంప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు రుద్రం పేట పంచాయితీలో నిజాంపేట్ పంచాయితీలో రామాలయం గుడిలో సీత రాములు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి సరి పూటిరమణ, మాజీ కార్పోరేటర్ నటేష్ చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జ్ గోపాల్‌గౌడ్, రుద్రంపేట అధ్యక్షుడు ఎస్ఎం బాషా, యూనిట్ ఇన్‌చార్జ్ బోయపాటి బాలప్ప, కుమార్ నాయుడు, నెట్టెం కొం డయ్య, జూటూరు వెంకటేష్, వడ్డే మురళీ, గంగవరం అంజి, ఉప్పర శ్రీనివాసులు, ఉప్పర పుల్లన్న, గుత్తా వెంకటేష్, జూటూరు నాగ గంగవరం శివ, చెరుకూరు సుధాకర్, బేల్దారి నారాయణ స్వామి, రాము నాయక్, ఉప్పర మహేష్, ఖాసీం పీరా, లక్ష్మన్న, కొం డన్న, శంకర్, నారాయణస్వామి, సతీష్, మహిళలు, కార్యకర్తలు బోయ పా టి అరుంధతి, ఈడిగ సుజాత, బండి ఆదిలక్ష్మి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంబరాల్లో టీడీపీ శ్రేణులు

కళా ఉత్సవ్ 2023కు సిద్ధం కండి
- డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

పిల్లల్లోని విద్యానుబంధ విషయాల్లోని ప్రతిభను వెలికి తీయాలనే ఉన్నత ఆశయంతో ఎన్‌సిఇఆర్‌టి వారి ఆధ్వర్యంలోనిర్వహించే కళాత్సవ్-2023 జిల్లా స్థాయిలో డైట్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేది జిల్లా స్థాయి ఎంపికలు డైట్‌కళాశాలలో జరుగుతాయన్నారు. జిల్లాలో ఎంపిక కాబడిన ప్రతిభావంతులు రాష్ట్రస్థాయికి పంపుతామన్నారు. 5 అంశాలలో 10 కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో ప్రతి కేటగిరికి మొదటి బహుమతి 25వేలు, ద్వితీయ బహుమతి 20వేలు, తృతీయ బహుమతి 15వేలు ఇవ్వబడుతుందన్నారు. అలాగే నూతన పార్లమెంట్ సందర్శన అవకాశం ఉంటుందన్నారు. కావున పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ తమ పాఠశాలలోని పిల్లలను, ఉపాధ్యా యులను సంసిద్ధులను చేస్తూ, ప్రాక్టీస్ చేయించవలసిందిగాకోరారు. మన పాఠశాల విద్యార్థుల ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రదర్శించే అవకాశాన్ని ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నామన్నారు.

త్రిశూలపాణి సేవలు మరువలేనివి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

నాగ త్రిశూలపాణి శ్రీ షిర్డి సాయిబాబా జాతీయ కళాశాలకు చేసిన సేవలు మరువ లేనివని వక్తలు పేరొన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఆకస్మిక మరణంతో సాయిబాబా కాలేజీ యాజమాన్యం దిగ్భ్రాంతి చెందారన్నారు. కళాశాల యాజమాన్యం సభ్యులు లక్ష్మి నారాయణరెడ్డి రమణారెడ్డి నిర్మలమ్మ, కళాశాల ప్రిన్సి పాల్ ప్రభాకర్ రాజు మాట్లాడుతూ.. నాగ త్రిశూలపాణి సంస్కృత ఉపాధ్యాయుడిగా, ఎన్నో ఆధ్యాత్మిక ప్రవచ నాలు చేసి అటు ఆధ్యాత్మిక సంస్థలతలే కాక విద్యార్థుల పట్ల ఎంతో సన్ని హిత భావంతో ఉంటూ, ప్రిన్సిపాల్ అయిన తర్వాత ఎన్నో అవార్డులను కళాశాలకు తెప్పించారన్నారు. రాష్ట్రపతితో అవార్డు తీసుకోవడం, కళాశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. ప్రతి విషయంలోనూ ఆచి తూచి వ్యవహరిస్తూ అందరికీ సన్నిహితంగా ఉంటూ అందరి చేత మన్ననలు పొందిన మహా వ్యక్తి అన్నారు. ఆయన ఆకస్మిక మరణం కళాశాల యాజమాన్యం సిబ్బంది జీర్ణించుకోలేక పోతోందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఉదయం కళాశాలలో మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

త్రిశూలపాణి

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రాప్తాడు, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రం రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

అనంతపుర

ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష

- వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు - ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపిలో వైద్య వ్యవస్థ - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

పెనుకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణకే జగనన్న సురక్ష కార్యక్రమమని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ పట్టణ ంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగం లోని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. ఏపిని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య రంగాలకు అత్య ధికప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గ్రామీణ స్థాయి నుంచే మెరుగైన వైద్య సదుపాయాలు అందించే దిశగా విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఏర్పా టు చేశామన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష శిభజరాల్లో ప్రజలకు వైద్య పరీక్ష లుచేసి అవసరమైన వారికి మెరుగైన వైద్య కోసం ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆసుపత్రులకు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందని అన్నారు. ప్రజలకు ఇంకా చైతన్యం చేసి శిభిరాల్లో చికిత్స తీసుకునేలా చూడాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్ద ఎత్తున ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. గతంలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ తెచ్చారని, ఆయన స్ఫూర్తితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉం టు ందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, కమిషనర్ వం శీకృష్ణ భార్గవ్, వైస్ చైర్మన్ సునీల్ కుమార్, నాయకులు జయశంకర్‌రెడ్డి, వైఎస్ ఆర్‌సిపి పట్టణ కన్వీనర్ బోయ నర సిం హులు, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, మహ్మద్ తయూబ్, సద్దాం, భాస్కర్‌నా యక్, బాబు, శ్రీరాములు, వైద్యశాఖ, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజలను మోసం చేసిన ఘనుడు వైఎస్ జగన్

- విశ్వసనీయతకు మారుపేరు చంద్రబాబు - న్యాయం గెలిచిందని బలంగా నమ్ముతున్నాం - వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే - మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, నవంబర్ 1 ప్రభాతవార్త

గంపెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిన ఘనుడిగా చరిత్రలో నిలిచిపోయారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొనా న్నారు. బుధవారం పట్టణంలో 24వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తూ రాజమహేంద్రవరంలో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో కరపత్రికలను అంద జేశారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లా డుతూ.. తెలుగుదేశ ంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కక్షపూరితంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించారని ఆయనకు బెయిల్ రాకుండా వైసీపీ కుట్రలు పన్నినా చంద్రబాబు ఆరోగ్యం దృష్ట్యా హై కోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసిందన్నారు. బాబు విడుదలైన సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. విశ్వసనీ యతకు మారుపేరు చంద్రబాబునాయుడు అని తెలుగు జాతి ఔన్నత్యం కొరకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని, ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభిస్తోందని, వచ్చే ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీకే ఓటు వేస్తామని తెలుపుతున్నారని తమకు సంతోషం మరింత ఉత్సాహం వస్తోందన్నారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత అమ్మకు వందనం పేరుతో ఇంటిలో ఎంత మంది చదువుకుంటే వారందరికీ 15వేల చొప్పున అందజేస్తామన్నారు. దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లను ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే విధంగా చర్యలు చేపడు తామన్నారు. యువగళం పేరుతో నిరుద్యోగులకు నెలకు 3వేల చొప్పు న అందజేస్తా మన్నారు. ఆడ బిడ్డ నీధి కింద ప్రతి మహిళకు 1500 చొప్పున అందజేస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాల తోపాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరో నాలుగు హామీలు ఇచ్చారని, వాటిని కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు వివరిస్తున్నామన్నారు. వైకాపా ప్రభు త్వంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని దృష్టిలో ఉంచుకుని అన్నదాత పథకం కింద ఏడాదికి 20వేల రూపా యలను అందజేసే విధ ంగా మేనిఫెస్టోను రూపొందిం చామ న్నారు. చంద్రబాబు జైలు నుం చి బయటకు రాగానే తెలు గుదేశం పార్టీ శ్రేణులు ఉత్సా హంతో ఉదయం 6 గంటల వరకు రోడ్లపై వేయి ఉండి తమ అభిమాన నాయకుని కోసం ఎదురు చూశారని హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబును బ్రతికుండగానే దేవున్ని చేసిన చరిత్ర జగన్‌మోహ న్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపి పార్టీతే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆల్బా ముస్తఫా, నాయ కులు డైమండ్ ఇర్ఫాన్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

పేదల గుడిసెలను తొలగించడం దుర్మార్గం

- కబ్జా దారులకు వందల ఎకరాలు అప్పనంగా కట్టబెడతారా - పోలీసులు, రెవెన్యూ అధికారులు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరించడం సిగ్గుచేటు - కల్లూరు గ్రామ పేదలకు ఇళ్ల కూల్చివేత పరిహారం, స్థలాలు ఇవ్వాలి - ఆర్‌డీఓ కార్యాలయం వద్ద సిపిఎం నేతల ధర్నా - పరిశీలించి న్యాయం చేస్తామన్న ఆర్డిఓ హామీతో ఆందోళన విరమణ

గార్లదిన్నె, నవంబర్ 1 ప్రభాతవార్త

సొంత ఇల్లులేని నిరుపే దలంతా కలిసి ప్రభుత్వ భూ ముల్లో నాలుగున్నర సంవ త్స రాలుగా గుడిసెలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. అలాంటి వారి గుడిసెలను పోలీసు బలగాలు మోహ రించి జెసిబిలతో కూల్చివేసి, ఆ కుటుంబాలను రోడ్డు పాలు చేయడం అత్యంత దుర్మార్గమని సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గార్లది న్నె మండలంలోని కల్లూరు గ్రామ పేదలు వేసుకు న్న గుడిసెలను పోలీసులు, రెవెన్యూ అధికారులు బుధవారం తెల్లవారు జామున జెసిబిలతో తొలగించేశారు. తొలగింపు విషయాన్ని తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, ఇతర నేతలు సంఘటన స్థలానికి వెళ్లి అధికారుల తీరును నిరసించారు. పోలీసులు పేద ల సమస్యలను ఏ మాత్రం వినకుండా న్యాయం కోసం అడిగిన సీపిఎం నాయకులపై లాఠీచార్జీకి పాల్పడ్డారు. గుడిసెలన్నీ సామాగ్రితో సహా తొలగించేశారు. అన్యాయంపై నిలదీసినందుకు సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్‌తోపాటు, ఇతర నాయకులు, కాలనీ ప్రజలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ దమనకాండను నిరసిస్తూ సిపిఎం అనంతపురం నగర 1, 2వ కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డిఓ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం ధర్నా నిర్వహించారు. సిపిఎం నగర కమిటీ నాయకులు మ ఉత్తుజా అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సిపిఎం నగర కార్యదర్శిలు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, నగర కమిటీ సభ్యులు ప్రకాష్, ముస్కిన్, వెంకటనారాయణ, వలీ, రాజీవ్ కాలనీ ఉప సర్పంచు మసూద్, బాబు, గోపాల్, సూర్యచంద్రయాదవ్ తదితరులు హాజరై ప్రభుత్వ అధికారుల విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. నాలుగున్నర సంవత్సరాలుగా గార్లదిన్నె మండలం కల్లూరుగ్రామానికి చెందిన 150 పేద కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. వారికి పట్టాలు ఇచ్చి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్, ఆర్‌డిఓలకు విజ్ఞాపన పత్రలు అందజేశారు. వివిధ రూపాల్లో ఆందోళనలు కూడా చేశామన్నారు. అదిగో ఇస్తాం.. ఇదిగో ఇస్తామంటూ ప్రభుత్వం దిగిపోయే కాలనికి వచ్చినప్పటికీ వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు పోలీసులు, రెవెన్యూ అధికారులతో గుడిసెలు తొలగించడం దుర్మర్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, మ నోహర్, ఎన్టీఆర్ శీనా, ఇర్ఫాన్, వరలక్ష్మి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలను తొలగించిన దృశ్యం

నిరసన తెలియజేస్తున్న దృశ్యాలు, ఆర్‌డిఓతో మాట్లాడుతున్న దృశ్యం

శ్రీ నెట్టికంటున్ని దర్శించుకున్న సినీనటుడు రాజకుమార్

- తనకు టిడిపి అధిష్టానం ఆదేశిస్తే ఎన్నికల్లో పోటీకు సిద్ధం

గుంతకల్లు, నవంబర్ 01 ప్రభాతవార్త

ప్రముఖ సినీనటుడు రాజకుమార్ బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజ నేయస్వామివారి దేవస్థానంకు విచ్చేసి శ్రీవారి మూలవరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపిం చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారుల బృందం పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం శ్రీవారి దర్శనభాగ్యం కల్పిస్తూ ఆయన వంశ గోత్ర కుటుంబ సభ్యుల నామముల పేరిట ప్రత్యేక కుంకుమార్చనలతో పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ సాంప్రదాయపద్ధతిన ఆయనకు అర్చక బృందం శ్రీవారి ఆశీస్సులను అందించగా అధికారుల బృందం ఆయనకు శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదములను వితరణగా పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తన స్వగ్రామం గుంతకల్లు పట్టణం మిల్లుకాలనీ వాసినని, తాను చేనేత బిసి కుటుంబంకు చెందినవాడినన్నారు. గత 1996లో టిడిపి సభ్యత్వంను పొందాన న్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు జైలు నుండి విడుదలను పురస్కరించుకుని తన మ్రొక్కుబడిలో భాగంగా శ్రీ నెట్టికంటుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించడానికి విచ్చేయడం జరిగిందన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే 2024లో వచ్చే ఎన్నికలలో తన సొంత జిల్లాలో ఎమ్మెల్యేకు గాని ఎంపి స్థానానికి గాని పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని, లేనిపక్షంలో పార్టీ టికెట్ కేటాయించిన అభ్యర్థి విజయానికి తన వంతుగా కృషి చేసి తెలుగు దేశం పార్టీ విజయంతో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తన ఆశయ మన్నారు. తదుపరి ఆయన మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ క్యాంపు కార్యాలయంలో కలుసుకుని పార్టీ విజయం పట్ల సానుకూలత ప్రజల్లో చైతన్యం కల్పించడంలో తీసుకుంటున్న ప్రచారాల విషయాలపై చర్చించారు.

శ్రీ నెట్టికంటుని సేవలో సినీనటుడు రాజకుమార్

సీఎం జగనన్న ఆర్థిక చేయూత

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యేజొన్న లగడ్డ పద్మావతి

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్ప ల మండలం కేసేపల్లి గ్రామా నికి చెందిన వీర నల్లయ్య ఆరు నెలల క్రితం (52) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్య లు భర్తను కోల్పోయిన భార్య శారద ఆర్థిక సమస్యను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టి కి తీసు కొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం కిం ద దాదాపు 3.50లక్షలు మంజూరు చేయించి బుధవారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీర నల్లయ్య భార్య శ్యామలాకు చెక్కును అందించారు. సమస్యపై అడిగిన వెంటనే స్పందించి వెంటనే పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ విద్యా సలహా దారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 1 ప్రభాతవార్త

గడువులోపు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం .గౌతమి ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరం లోని పా త ఆర్డీఓ కార్యాలయం కాం పౌం డ్‌లో వున్న ఈవిఎం గోడౌన్‌లో ఈవిఎం లు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల ప్రకారం ఫస్ట్‌లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఫస్ట్ లెవల్ చెకింగ్ సూపర్‌వైజర్ రవీంద్ర, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిపిఓ ప్రభాకర్‌రావు, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

- ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, నవంబర్ 1 ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను ఫణంగా పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం 52 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. అనునిత్యం సత్యం, అహింస మార్గాల కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొట్టి శ్రీరాములు అడుగు జాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ వారి సంక్షేమానికి పాటు పడుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజేపీ మాజీ మంత్రి రమేష్‌జారకిహొళేకు సవాల్ విసిరిన మంత్రి నాగేంద్ర

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, నవంబర్01, ప్రభాతవార్త ; రాష్ట్ర ప్రభు త్వాన్ని పడగొట్టాలన్న అసూ యతో రమేష్‌జారకిహొళే ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మ ంత్రిల మధ్య అనవసర ప్రకట నలు చేస్తూ నోరు పారేసు కుంటున్నారని, ఆయ నకు ప్రధాని మోదీ చెప్పారా? మరెవరైనా ఆదేశం ఇచ్చారా? బహిరంగ పరచాలని జిల్లా మంత్రి బి.నాగేంద్ర సవాల్ విసిరారు. నగరంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు ఇదేమి సంకీర్ణ ప్రభుత్వమా అని తెలిపిన ఆయన, 135 ఎమ్మెల్యేలు గల కాంగ్రెస్ పార్టీకి చెందిన భద్రమైన ప్రభుత్వం తమదని రమేష్‌జారకిహొళే చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ సి.డి. ఫ్యాక్టరీలు పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని రమేష్‌జారకిహొళే ఆరోపణ చేసిన విషయమై స్పందించిన మంత్రి నాగేంద్ర, దీనిపై తనకేమీ తెలియదని, అది వారిద్దరికీ వదిలేసిన విషయమని చెప్పారు. కళ్యాణ కర్ణాటక ప్రత్యేక రాష్ట్రంగా చేయాలన్న నినాదంకు స్పందించిన మంత్రి కళ్యాణ కర్ణాటక ప్రాంత అభివృద్ధికి ఇప్ప టికే విశేష యోజనలు, ఆర్టికల్ 371జే సౌలభ్యం ప్రభుత్వం కల్పించింది. ప్రత్యేక రాష్ట్రం ఆవశ్యకత లేదు, ఎక్కడా కర్ణాటక నిర్లక్ష్యానికి గురికాలేదని, మరొక రాష్ట్రం అవసరమేలేదని చెప్పారు.

నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెద్దవడుగూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించి న గ్రామ సచివాలయ భవనా న్ని బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించా రు. అదేవిధంగా తాడిపత్రి మండలంలోని దిగువపల్లిలో నూ తనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవా త్మకమార్పు తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బళ్లారిలో రైతులచే భారీ ట్రాక్టర్‌ల ర్యాలీ ప్రదర్శన

- తుంగభద్ర హెచ్ఎల్‌సీకి నవంబర్ 25 వరకు నీరు విడుదల చేయాలంటూ డి.సి. కార్యాలయంలో ప్రతిఘటన

బళ్లారి, నవంబర్01, ప్రభాతవార్త ; తుంగభద్ర హెచ్ఎల్‌సీ కాలువకు నవంబర్ నెలాఖరి వరకు నీరు వదిలి తమ పంటలను కాపాడాలంటూ వందలాది మంది రైతులు బళ్లారిలో భారీ ప్రతిఘటన చేపట్టారు. బళ్లారి, సిరుగుప్ప, కంప్లీ, కురుగోడు తాలూకాల నుంచి సుమారు 100 ట్రాక్టర్‌లతో వందలాది మంది రైతులు నగరానికి చేరుకొని ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం రైతులు జిల్లాధికారి కార్యాలయానికి చేరుకొని హెచ్ఎల్‌సీ కాలువలో నీటి సరఫరా నవంబర్ 10న బంద్ చేయకూడదని, నవంబర్ 25వ తేదీ వరకు నీటిని కొనసాగించి తమ పంటలను కాపాడాలని నినాదాలు చేశారు. ప్రదర్శనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన కర్ణాటక రాజ్యరైతు సంఘం, హసీరుసేన సంఘాల సంయు క్తకమిటీ నాయకుడు, న్యాయవాది మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావం కారణంగా తుంగ భద్ర జలాశయంలో తగినంత నీటి లభ్యత లేకుండా పోయిందని, ప్రస్తుతం జలాశయంలో 33 టీఎంసీలు నీరు ఉన్నదని, అయితే హెచ్ఎల్‌సీ కాలువ కింద ఆయకట్టు భూముల్లో రైతులు వేసుకున్న వరి, మిరప పం టలకు నీటి సమస్య తలెత్తింది. అయితే ఐసీసీ సభలో తీర్మానించిన ప్రకారం నవంబర్ 10వ తేదీ వరకు మాత్రమే హెచ్ఎల్‌సీకి నీటి సరఫరా ఉంటుందని నిర్ణయం తీసుకున్నారని, అదే జరిగితే లక్షలాది ఎకరాల్లో రైతులు వేసుకున్న పంటలు చేతికి రాకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరవు జిల్లాలో రైతులు వేసుకున్న పంటలు కూడా చేతికిరాకపోతే ఆత్మహత్యే శరణ్యమని, కావునా రాష్ట్ర ప్రభు త్వం, జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని తుంగభద్ర డ్యాం బోర్డు అధికా రులతో చర్చ జరిపి నవంబర్ నెలాఖరి వరకు హెచ్ఎల్‌సీకి నీరు వదిలేలా చూడాలని, రైతుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంలో రైతుల్ని ఉద్దేశించి రైతు నాయకుడు మాధవరెడ్డి, శివశం కర్, మన్యం శ్రీధర్ తదిత రులు ప్రసంగించారు. రైతుల వినతి పత్రం స్వీకరించేందుకు జిల్లాధికారి కార్యాలయం నుంచి అధికారులు సమయానికి రాకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అధికార యంత్రాంగం రైతులపట్ల అలక్ష్యానికి నిదర్శనమని ఆరోపణలు చేయడం కనిపించింది. సమాచారం తెలుసుకొని ఏడీసీ మహ్మద్‌జుబేర రైతుల వద్దకు వచ్చి వినతి పత్రం స్వీకరించేందుకు వచ్చినా జిల్లాధికారి స్వయ ంగా రావాలని, ఆయన చేతులకే తాము వినతి పత్ర ం అందజేస్తామని రైతులు పట్టుబట్టడంతో సదరు అధికారి కార్యాలయ ంలోకి వెళ్లారు. జిల్లాధికారి ప్రశాం త్‌కుమార్‌మిశ్రా తన కార్యాల యంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఉన్నారన్న సమాచారం డి.సి. కార్యాల యం సిబ్బంది తెలిపినా రైతులు జిల్లాధికారి వచ్చేంతవరకు తాము ప్రతిఘటన కొనసాగిస్తామని చెప్ప డం కనిపించింది. సుమారు గంటసేపటి తర్వాత జిల్లాధికారి ప్రదర్శనకారుల వద్దకు వచ్చారు. రైతు నాయకులు ఈ సందర్భంలో ఆయనకు వినతి పత్రం అందజేసి తమ పంటలకు నీరు వదలాలని, రైతుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేయగా, తక్షణమే తాను ప్రభుత్వానికి వినతి పత్రం పంపడంతో పాటు తాను స్వయంగా లేఖ రాసి ప్రభుత్వానికి నీటి సరఫరా కొనసాగించేలా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ప్రతిఘటన విరమించారు. కాగా ట్రాక్టర్‌లతో రైతుల ర్యాలీ ప్రదర్శన కారణంగా నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు, పోలీసులు ఇక్కట్లకు గురయ్యారు. జిల్లాధి కారి కార్యాలయంలో ఉన్న వివిధ కార్యాలయాలకు చెందిన సిబ్బంది, ప్రజలు బయటకు వెళ్లేందుకు దారికి అడ్డంగా రైతులు బైఠాయించడంతో కార్యాల యంలోనే వారు ఉండిపోయారు.

హెచ్ఎల్‌సీకి నీటి సరఫరా నవంబర్ నెలా ఖరి వరకు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ట్రాక్టర్‌లతో రైతుల ర్యాలీ ప్రదర్శన

అమరజీవి త్యాగాలు వెలకట్టలేనివి - ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

నృత్యప్రదర్శన దృశ్యం

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

మాట్లాడుతున్న మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి

మాట్లాడుతున్న జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి) అమరజీవి పొట్టిశ్రీరాములు రాష్ట్ర అవతరణ కొరకు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిపేర్కొన్నారు. తెలుగుభాష మాధుర్యాన్ని తెలుగుజాతి ఔన్నత్యాన్ని తెలుగుప దాలను వివరిస్తూ ఎందరో త్యాగధనుల సేవల ఫలిత ంగానే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుం టున్నా మన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రమ శిక్షణ అలవర్చుకోవాలని, ముఖ్యంగా చరిత్రలో మహనీ యుల జీవిత విశేషాలు, అనేక ముఖ్యఘట్టాలను తెలు సుకోవాలని సూచించారు. రాష్ట్ర విభజన అనంతరం కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో వ్యవ సాయం, పరిశ్ర మలు, సాంకేతిక తదితర రంగాల్లో కూడా మన రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతున్నదన్నా రు.

ప్రాణాన్ని ఫణంగాపెట్టిన త్యాగధనుడు – ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి :

తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి